ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాద దాడి జరిగి ఈరోజుకి ఏడాది పూర్తయింది. ఉగ్రవాదుల కూతరకి మన దేశం ఏనాడూ తల దించబోదని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పై కఠిన చర్య తీసుకోవాలని బిజేపి ఎన్నికల కమీషన్ ను కోరింది.
3. పవిత్ర చార్ ధామ యాత్రలో భాగంగా కేదార్నాథ్ ఆలయ ద్వారాలను ఈరోజు తెరిచారు.
4. **IPL** క్రికెట్ లో ఈరోజు లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది.

**PAHALGAM**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి జరిగి ఈరోజుకి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా భారత సైన్యం సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, ఉగ్రవాదానికి పాల్పడే వారికి కఠిన హెచ్చరికలు జారీ చేసింది. మానవత్వపు సరిహద్దులు దాటినప్పుడు, స్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని స్పష్టం చేసింది. గత ఏడాది మే 6 7వ తేదీల మధ్య రాత్రి, పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సాయుధ దళాలు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించాయని ఆకాశవాణి విలేఖరి గుర్తు చేస్తున్నారు. దేశం ఎన్నడూ ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలవంచబోదని, ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎప్పటికీ విజయవంతం కావని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఈ దుఃఖ సమయంలో ఐక్యంగా నిలుస్తుందని, ఉగ్రవాదాన్ని తుదముట్టించే విషయంలో కృతనిశ్చయంతో ఉందని మోదీ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. అలాగే, ఈ నష్టాన్ని తట్టుకుంటున్న మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, తన ఆలోచనలు ఎప్పుడూ వారితోనే ఉంటాయని ఆయన జోడించారు.

NSD

**PM-VP-PAHALGAM:**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పహల్గామ్ ఉగ్రదాడి మొదటి వర్ధంతి సందర్భంగా బాధితులకు నివాళులర్పించారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన రాధాకృష్ణన్, ఆ భయంకరమైన పిరికి చర్యలో ప్రాణాలు

కోల్పోయిన అమాయకుల జ్ఞాపకాలు దేశ సామూహిక స్మృతిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయని పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి బాధితులను దేశం ఎన్నటికీ మరువదని ఆయన అన్నారు. కొలవలేని దుఃఖంలో ఉన్న వారి కుటుంబాలకు భారతదేశం సంఘీభావంగా నిలుస్తుందని ఉపరాష్ట్రపతి తెలిపారు. ఇటువంటి క్రూరమైన చర్యలు శాంతి, ఐక్యత మానవత్వ విలువలను కాపాడాలనే దేశ సంకల్పాన్ని ఎన్నడూ సడలించలేవని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ ఎదుర్కోవడంలో భారత్ దృఢ నిశ్చయంతో ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

NSD

**REV. RAJNATH-PAHALGAM:**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన పిరికి ఉగ్రదాడి బాధితులకు నివాళులర్పించారు. భారతదేశం దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాదాన్ని భరిస్తున్నప్పటికీ, నేడు దాని స్పందన మాత్రం దృఢంగా, నిర్ణయాత్మకంగా అచంచలంగా ఉందని పేర్కొన్నారు. దేశానికి తగిలిన ఈ గాయాలను భారతదేశం ఎన్నటికీ మరచిపోదని ఆయన అన్నారు. తమ ప్రజలకు హాని కలిగించడానికి లేదా దేశ ఐక్యతకు భంగం కలిగించడానికి చేసే ఏ ప్రయత్నాన్నైనా బలం స్పష్టతతో ఎదుర్కొంటామని భారతదేశం తన దృఢమైన చర్యల ద్వారా నిరూపించిందని సింగ్ చెప్పారు. హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ... మన ప్రజలను కోల్పోయిన దుఃఖం, బాధ ఇప్పటికీ ప్రతి భారతీయుడి హృదయంలో అలాగే ఉన్నాయని అన్నారు. ఉగ్రవాదం మానవత్వానికే అతిపెద్ద శత్రువు అని పేర్కొన్న షా, దానికి వ్యతిరేకంగా పోరాడాలని పౌరులకు పిలుపునిచ్చారు.

NSD

**JAISHANKAR-PAHALGAM:**

భారత ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ వ్యక్తీకరణలలోనూ ఎదుర్కోవాలనే తన సంకల్పానికి కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చెప్పారు. గత ఏడాది ఇదే రోజున జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి బాధితులను స్మరించుకోవడంలో ప్రతి ఒక్కరూ దేశంతో కలిసి రావాలని డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో కోరారు.

NSD

**VAISHNAW-PAHALGAM:**

గత ఏడాది జరిగిన పహల్గామ్ పిరికి ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితులకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, ఆనాటి దుఃఖం ప్రతి భారతీయుడి హృదయంలో ఇంకా అలాగే ఉందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం యొక్క సంకల్పం అచంచలమని మంత్రి పేర్కొన్నారు.

NSD

**J&K GOVERNOR - PAHALGAM ATTACK:**

జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఏడాది క్రితం పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఐక్యంగా నిలుస్తుందని అన్నారు.

NSD

**TN, WB - POLLING**

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు రేపు జరగనున్నాయి. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దశలో పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో ఐదు కోట్ల 73 లక్షల 43 వేల కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నారని ఆకశవాణి ప్రతినిధి తెలియచేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో రేపు 16 జిల్లాల వ్యాప్తంగా ఉన్న 152 స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ దశలో 1,478 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ వచ్చే బుధవారం జరగనుంది.

NSD

**BJP-ECI DELEGATION:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసినట్లుగా చెబుతున్న అనుచిత వ్యాఖ్యలపై సీనియర్ నేతలు నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్  అరుణ్ సింగ్లతో కూడిన బిజెపి ప్రతినిధి బృందం ఈరోజు ఎన్నికల సంఘాన్ని కలిసింది. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను డిమాండ్ చేసిన బృందం, దేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు క్షమాపణ చెప్పాలని కోరింది. సమావేశం అనంతరం మీడియాలో మాట్లాడిన రిజిజు, దేశంలో ఏదైనా రాజకీయ పార్టీ ఇటువంటి భాషను ఉపయోగిస్తే అది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన నీచమైన చర్య అని, ఇది అనేక విధాలుగా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని కమిషన్‌కు విన్నవించినట్లు తెలిపారు.

**BYTE … RIJIJU**

మల్లికార్జున్ ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని బృందం డిమాండ్ చేసిందని, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. మరోవైపు, బిజెపి నేత నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి స్థాయి వ్యక్తి ఇటువంటి ఖండించదగిన పదజాలాన్ని ఉపయోగించడాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

**BYTE … SITHARAMAN**

NSD

**REV.RAJNATH-BERLIN:**

భారత్, జర్మనీల మధ్య సంబంధాలు కాలక్రమేణా క్రమంగా బలపడ్డాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు చెప్పారు. జర్మనీలోని బెర్లిన్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారత్-జర్మనీలు కేవలం

రాజకీయ వ్యూహాత్మక సంబంధాలనే కాకుండా, కళలు, సంస్కృతిని కూడా ఎంతో ఉత్సాహంతో పంచుకుంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలపై ఆధారపడిన ఇరు దేశాల మధ్య అధికారిక దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదికి 75 ఏళ్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

**BYTE ... RAJNATH**

NSD

**CENSUS---SELF-ENUMERATION**

దేశంలో జరుగుతున్న 2027 జనాభా గణన మొదటి దశలో ఇప్పటివరకు 26 లక్షల కంటే ఎక్కువ కుటుంబాలు 'స్వీయ-గణన' (Self-Enumeration) సదుపాయాన్ని వినియోగించుకున్నాయి. జనాభా గణనలో డిజిటల్ చొరవ పట్ల పౌరుల భాగస్వామ్యం పెరుగుతుండటానికి ఇది నిదర్శనమని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా పేర్కొన్నారు. తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా అందించడం ద్వారా, ఈ కుటుంబాలు దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడానికి వేగవంతమైన, తెలివైన అత్యంత అనుకూలమైన మార్గాన్ని ఎంచుకున్నాయని వెల్లడించారు. జనాభా గణన మొదటి దశ ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, బీహార్ రాష్ట్రాల్లో ఈ స్వీయ-గణన సదుపాయం కొనసాగుతోంది.

NSD

**REV. UTTARAKHAND-KEDARNATHDHAM:**

ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో ఉన్న కేదార్‌నాథ్ ధామ్ ద్వారాలు వేద మంత్రోచ్చారణలు, సంప్రదాయ ఆచారాల మధ్య ఈ ఉదయం భక్తుల కోసం తెరుచుకున్నాయి. ఈ సందర్భంగా దేశవిదేశాల నుండి భారీ సంఖ్యలో యాత్రికులు ఈ పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. ద్వారాల తెరిచిన సందర్భంగా కేదార్‌నాథ్ ధామ్‌ను అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ ప్రాంతమంతా భక్తిశ్రద్ధలు, ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. వేలాది మంది భక్తుల సమక్షంలో కేదార్‌నాథ్ లోయ అంతా "హర హర మహాదేవ్", "జై శివ శంకర్" మంత్రోచ్చారణలతో మారుమోగుతోంది. భక్తుల సౌకర్యార్థం రుద్రప్రయాగ్ జిల్లా యంత్రాంగం బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అన్ని రకాల ఏర్పాట్లు చేసింది.

NSD

**IPL-CRICKET:**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై సన్ రైజర్స్ హైదరాబాద్ 47 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈరోజు లక్నోలో ఏకనా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**PAHALGAM**

Today marks one year after the Pahalgam terror attack in Jammu and Kashmir. The Indian Army in a social media post issued a stern warning to the perpetrators of terrorism asserting that when boundaries of humanity are crossed, the response is decisive. Our correspondent reports that in response to Pahalgam terror attack, Indian Armed forces launched the Operation Sindoor on the intervening night of 6th and 7th of May last year. Prime Minister Narendra Modi has said that the country will never bow to any form of terror and the heinous designs of terrorists will never succeed. In a social media post, Mr Modi said that India stands united in grief and resolve. He added, his thoughts are also with the bereaved families as they cope with this loss.

**<><><>**

**PM-VP-PAHALGAM**

Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have offered tribute to the victims of the Pahalgam terror attack on its first anniversary. In a social media post, Mr Radhakrishnan said that the innocent lives lost in that gruesome and dastardly act of terror remain etched in the country's collective memory. He said that the victims of the Pahalgam terror attack will forever be remembered. The Vice-President said that India stands in solidarity with their families, whose grief is immeasurable. He further said that such acts of brutality can never shake the country's resolve to uphold peace, unity, and the enduring values of humanity. He added that India remains firm in its determination to combat terrorism in all its forms and manifestations.

The Prime Minister has said that the country will never bow to any form of terror and the heinous designs of terrorists will never succeed. Remembering the innocent lives lost in the terror attack on this day last year, Mr Modi said that the victims of the gruesome Pahalgam terror attack will never be forgotten. In a social media post, he said that India stands united in grief and resolve. He added, his thoughts are also with the bereaved families as they cope with this loss.

**REV. RAJNATH-PAHALGAM**

**Defence Minister Rajnath Singh and Home Minister Amit Shah today paid tributes to the victims of the cowardly terror attack at Pahalgam in Jammu and Kashmir**. In a social media post the Defence Minister said that while India has endured decades of cross-border terror, its response today is firm, decisive and unwavering. Mr Singh added that the nation shares the enduring pain of their loved ones and families. He further said that the country will never forget those wounds inflicted upon it. Mr Singh emphasized that India has demonstrated through determined action that any attempt to harm its people or disrupt its unity will be met with strength and clarity.

Home Minister Amit Shah said that the grief and pain of losing the people still remain in the heart of every Indian. Mr Shah added that terrorism is the greatest enemy of humanity and urged the citizens to stand against it. The Home Minister further said that the country will continue its zero-tolerance policy against terrorism and those who harbour it.

**JAISHANKAR-PAHALGAM**

External Affairs Minister Dr S Jaishankar has emphasized that India stands steadfast in its resolve to counter terrorism in all its forms and manifestations. In a social media post, Dr Jaishankar urged everyone to join the nation in remembering the victims of the dastardly Pahalgam terror attack, which took place this day last year.

**VAISHNAW-PAHALGAM**

Union Information and Broadcasting Minister Ashwini Vaishnaw offered homage to the victims who lost their lives in the cowardly Pahalgam terror attack last year. In a social media post, the Minister said that the grief remains in every Indian heart, and the country's resolve against terrorism is unwavering. Mr Vaishnaw said that India stands firm in its zero-tolerance policy against terror.

**J&K GOVERNOR - PAHALGAM ATTACK**

Lieutenant Governor of Jammu and Kashmir Manoj Sinha paid tributes to those killed in Pahalgam terror attack a year ago. In a statement, he said, India stands unified against terrorism. Mr Sinha expressed his unwavering commitment and resolute determination to eradicate terrorism from the soil of Jammu Kashmir.

Assembly elections in Tamil Nadu and West Bengal will be held tomorrow. In Tamil Nadu, polling will be held in a single phase for all the 234-Assembly constituencies in the state. Our correspondent reports that there are over five crore 73 lakh 43 thousand voters in the state.

In West Bengal Assembly elections will be held in 152 seats covering 16 districts tomorrow.Our correspondent reports that one thousand four hundred seventy-eight candidates are contesting the elections in this phase. The second phase of polling in the West Bengal Assembly elections will be held on next Wednesday.

**BJP-ECI DELEGATION**

A BJP delegation including senior leaders Nirmala Sitharaman, Kiren Rijiju, Arjun Ram Meghwal and Arun Singh today met Election Commission over the alleged derogatory remarks of the Congress President Malllikarjun Kharge against the Prime Minister Narendra Modi. The delegations demanded the commission to take strict action and asked the Congress PrEsident to apologise from the country. Talking to media after the meeting, Mr Rijiju said that the delegation has requested the Commission that if any political party in the country uses such language, it is a despicable act against democracy and weakens it in many ways. He said that the delegation demanded that strict action must be taken against Mallikarjun Kharge. Mr Rijiju added that the Election Commission has said that they will take appropriate action. **BYTE- KIREN RIJIJU** Meanwhile, BJP leader Nirmala Sitharaman said that the delegation brought to the notice of the commission that no less a person than the President of the Congress Party has spoken in such condemnable words. **BYTE- NIRMALA SITHARAMAN**

**<><><>**

**REV.RAJNATH-BERLIN:** Defence Minister Rajnath Singh today highlighted that the relations between India and Germany have gradually become stronger with time. Addressing the Indian Diaspora in Berlin, Germany, the Minister noted that India and Germany not only share political and strategic relations, but also share art and culture with great enthusiasm. He added that this year, the formal diplomatic relations between the two nations, based on democratic values, have completed 75 years. More than 26 lakh households have availed the Self-Enumeration facility so far during the first phase of the Census 2027 in the country. The Registrar General of India stated that this marks the growing participation of citizens in the digital initiative of Census. It said by choosing to provide their details online, these families have embraced a faster, smarter and a more convenient way to contribute to nation-building. The first phase of

Census began on 1st of this month. The Self Enumeration facility is currently underway in Uttarakhand, Madhya Pradesh, Andhra Pradesh, Arunachal Pradesh, Chandigarh, Chhattisgarh, Haryana and Bihar.

**REV. UTTARAKHAND-KEDARNATHDHAM**

The portals of Kedarnath Dham, located in Rudraprayag district of Uttarakhand, have been opened for devotees this morning with Vedic chants and traditional rituals. A large number of pilgrims from across the country and abroad are present at the shrine on the occasion. More details from our correspondent:

**V/C- SAKSHI**

***On the occasion of the opening, Kedarnath Dham has been grandly decorated, and an atmosphere of devotion and zeal prevails across the region. Thousands of devotees are present at the shrine, and the entire Kedarnath valley is resonating with chants of "Har Har Mahadev" and "Jai Shiv Shankar."***

***Senior pilgrimage priest of Kedarnath Sabha, Umesh Chand Posti, said that all necessary preparations have been completed by the Rudraprayag district administration and the Badrinath-Kedarnath Temple Committee for the convenience of devotees. Adequate arrangements have been ensured along the travel route and at the shrine.***

**01 Byte - Umesh Chand Posti**

***Devotees have also expressed that extensive arrangements have been made by the administration along the travel route and at the temple परिसर.***

02 **Byte - Devotee**

***It may be recalled that the portals of Badrinath Dham will open for devotees tomorrow morning, while the portals of Gangotri and Yamunotri Dhams were opened on April 19.***

***Sakshi Singh, Akashvani News, Dehradun.***